
RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్ దినపత్రిక

వరంగల్ | గురువారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 295 | అక్టోబర్ 30, 2025 | వెల : రూ.3-00



ఎంఆర్ పి కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు

3లో..





# 'మొంథా'..చింత!

- మొత్తం ముంచిన తుపాను
- పరిసరాలన్నీ ఆగమాగం
- కొట్టుకుపోయిన రోడ్లు.. నీటమునిగిన పంటలు
- జిల్లా కేంద్రాన్ని ముంచెత్తిన వరద
- పొంగిపొర్లిన నాలాలు.. రాకపోకలకు అంతరాయం
- నేడు పాఠశాలలకు సెలవు ప్రకటించిన కలెక్టర్
- సహాయక చర్యల్లో నిమగ్నమైన జిల్లా యంత్రాంగం

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

'మొంథా' జిల్లావాసులకు తీరని చింత మిగుల్చుతున్నది. ఇప్పటికే తుపాను ప్రభావం తెలంగాణలో భారీగానే పడింది. మొంథా ప్రభావంతో వరంగల్ నగరంలో భారీ వర్షాలతో అతలాకుతలమైంది. బుధవారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం కారణంగా నగరంలోని ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. జిల్లా పరిధిలో చాలా చోట్ల రోడ్లు చెరువులను తలపించాయి. పంటలు నీటమునగడంతో రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లే పరిస్థితులు ఏర్పడ్డాయి. చేతికొచ్చిన పంట అకాలవర్ష ప్రభావంతో ఆరుగాలం శ్రమ వృథాగా మారింది. వర్షాల కారణంగా జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. నగరంలోని పలు లోతట్టు ప్రాంతాలు, కాలనీలు నీట మునిగాయి.

**- మొత్తం మునక!**



వరద నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షాల కారణంగా నగరంలో పలు చోట్ల వాహనాలు వరద నీటిలో చిక్కుకున్నాయి. ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా విషయాన్ని తెలుసుకున్న యంత్రాంగం వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.

## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వేద న్యూస్, వరంగల్ :**



వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి వరంగల్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ తో జిల్లా అధికారులతో మంత్రి మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉంటూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లోని అన్ని చెరువులు నిండి ఉన్నందున, ఆయా లోతట్టు ప్రాంతాల్లో ముందస్తుగా పునరావస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా మిగతా 4వ పేజీలో..


## విద్యుత్ సరఫరా,పునరుద్ధరణ చర్యలను పరిశీలించిన సీఎండీ వరుణ్ రెడ్డి



**వేద న్యూస్, హన్మకొండ :**

మొంథా తుపాను ప్రభావంతో కుండపోతగా కురుస్తున్న అతి భారీ వర్షాల నేపథ్యంలో హన్మకొండ నయింనగర్ ప్రాంతంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి విద్యుత్ సరఫరా పరిస్థితులను, పునరుద్ధరణ చర్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఫీల్డ్ ఇంజినీర్లు, సిబ్బందితో నేరుగా మాట్లాడి ఫీడర్లు, సబ్‌స్టేషన్ల స్థితిని సమీక్షించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా విద్యుత్ అంతరాయం జరిగినపుడు తక్షణమే స్పందించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు అధికారులు నిరంతర అప్రమత్తతతో పని చేయాలని సూచించారు. బ్రేక్ డౌన్ బృందాలు వర్షా ప్రభావిత ప్రాంతాల్లో రాత్రింబవళ్ళు పనిచేస్తూ, విద్యుత్ సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు కృషి చేస్తున్నాయని అన్నారు. ఎటువంటి విద్యుత్ సమస్యలకైనా 1912 లో సంప్రదించాలని పేర్కొన్నారు .

## 'సైబర్ మేధ-ఏఐ'పై శిక్షణ



**వేద న్యూస్, మేడ్చల్:**

దేశాభివృద్ధిలో సైబర్, సాంకేతికత వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో.. అంతర్జాలాన్ని అస్త్రంగా మార్చుకు ని అమాయక ప్రజలను మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్లపై ఉక్కుపాదం మోపాల్సిన ఆవశ్యకత పెరిగింది. 2023-24 సంవత్సరంలోనే సైబర్ నేరగాళ్లు దాదాపు రూ. 23 వేల కోట్ల మేర ప్రజల సొమ్మును దోచుకున్నట్లు సైబర్ నేరాల నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ సైబర్ నేరాల అవగాహన దినోత్సవం సందర్భంగా, హైదరాబాద్ సమీపంలోని మేడ్చల్ పోలీస్ ట్రైనింగ్ కాలేజీ (పిటిసి)లో "సైబర్ మేధ-ఏఐ-2025" అనే అంశంపై ఒక రోజు అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ శిక్షణకు ఇంపాక్ట్ సంస్థకు చెందిన 652 మంది సభ్యులు హాజరయ్యారు. సైబర్ నేరాలు ఎలా జరుగుతున్నాయి, వాటిని ఎలా నిరోధించాలి, బాధితులను ఎలా రక్షించాలో శిక్షణలో తెలుసుకున్నారు. తాము నేర్చుకున్న ఈ అవగాహనను సమాజంలో అందరికీ తెలియజేస్తామని ఇంపాక్ట్ సభ్యులు తెలిపారు.

**- గోల్డెన్ అవర్స్ ఆవశ్యకత**

'గోల్డెన్ అవర్స్' (బంగారు గంటలు)లో సైబర్ నేరం జరిగిన వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబరుకు ఫోను చేసి ఎలా ఫిర్యాదు చేయాలో ట్రైనర్‌లు అనుభవపూర్వకంగా వివరించారు. పరిచయం లేని వ్యక్తులకు వ్యక్తిగత డేటా, ఓటీపీలు, మొబైల్స్, కంప్యూటర్లు ఇవ్వడం ఎంత ప్రమాదకరమో ప్రయోగా త్మకంగా, ఆన్‌లైన్ లింకులతో సహా ఉదాహరణలిచ్చారు. "డిజిటల్ అరెస్ట్" పేరిట భారత్‌లో ఎలాంటి అరెస్టులు ఉండబోవని, సైబర్ నేరగాళ్లు డేటాను తస్కరించి అతి తెలివితో చేసే మైండ్ గేమ్ మాత్రమే అని, ఇలా కోట్లల్లో డబ్బులు కొట్టేస్తున్నారని హెచ్చరించారు. దక్షిణ భారతదే శంలోనే సైబర్ నేరాల బాధితులు ఎక్కువగా ఉన్నారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగత రక్షణ కోసం తరచుగా పాస్‌వర్డ్‌లు మారుస్తుండాలని నిపుణులు హితవు పలికారు.

**- ఉన్నతాధికారుల కృషితో.. నిపుణుల భాగస్వామ్యం**

పోలీస్ ట్రైనింగ్ కాలేజీ, మేడ్చల్, ప్రిన్సిపాల్ మధుకర్ స్వామి ఈ మిగతా 4వ పేజీలో..

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**



తుఫాన్ నేపథ్యంల జిల్లాలో 2 రోజుల పాటు భారీ నుంచి కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కోరారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని రెవెన్యూ, వ్యవసాయ శాఖ, ఈఈ పీఆర్, ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులతో బుధవారం సాయంత్రం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఎగువ మానేరు, మధ్య మానేరు, మూల వాగు మానేరు వాగు తదితర పరిసర ప్రాంతాల్లోకి రైతులు, ప్రజలు వెళ్లకుండా నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టాన్ని అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ పరిధిలోని బ్రిడ్జిలు, రహదారులు ఏమైనా కాజ్వేలు, కల్వర్టల వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉంటే తమ సిబ్బందితో వెంటనే బారికేడ్లు ఏర్పాటు చేయించాలని ఆదేశించారు. మిగతా 3వ పేజీలో..

# పార్టీలకు అతీతంగా అభివృద్ధి

- కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అధిక మొత్తంలో కేంద్ర నిధులు
- పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు
- మంజూరైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్ కుమార్

**వేద న్యూస్,కరీంనగర్:**




పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్రనిధులు తీసుకువచ్చామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కమిటీ చైర్మన్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మిగతా 3వ పేజీలో..

వేద న్యూస్

గురువారం అక్టోబర్ 30, 2025

# పెండింగ్ పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లిన శ్రీరాం రాజేష్


**వేద న్యూస్, వరంగల్ టౌన్:**



ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అటవీ,పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ ఆధ్వర్యంలో జరిగిన వరంగల్ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి పనుల సమీక్ష సమావేశంలో పాల్గొని 35వ డివిజన్ సంబంధించిన పెండింగ్ పనులు, నూతన పనుల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్ళినట్టు శ్రీరాం రాజేష్ తెలిపారు. పెండింగ్ పనులను వెంటనే క్లియర్ చేయాలని మంత్రి గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ కమిషనర్ కు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని రాజేష్ ఈ సందర్భంగా తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వేద న్యూస్,చొప్పదండి :**



చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామంలో కర్షక సొసైటీ అధ్యక్షుడు వెల్మ ఏవన్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ వెల్మ తిరుపతిరెడ్డి, ఓరుగల శేఖర్, తిరుపతి, వెల్మ బాలకృష్ణారెడ్డి, మణిశంకర్ రెడ్డి, బడుగు లత, పెద్దెల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మొదటి ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీటు సాధించిన నిశిత

**వేదన్యూస్, ఇల్లంతకుంట:**




రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట గ్రామానికి చెందిన బొంగోని నిశిత ఎంబీబీఎస్ సీటు సాధించింది. మొదటి దశ కౌన్సెలింగ్లో భూపాలపల్లి ప్రభుత్వ మెడికల్ కాలేజీలో, రెండో దశలో మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు పొందింది.నిశిత రాష్ట్ర ర్యాంక్ 2708, ఆల్ ఇండియా ర్యాంక్ 146432 సాధించింది. ఎటువంటి లాంగ్‌టర్మ్ కోచింగ్ లేకుండా మొదటి ప్రయత్నంలోనే ఈ విజయాన్ని సాధించడం విశేషం. ఆమె పాఠశాల విద్యను కేరళ మోడల్ హైస్కూల్, ఇల్లంతకుంటలో, ఇంటర్ విద్యను ఆల్ఫోర్స్ జూనియర్ కాలేజ్, కొత్తపల్లిలో పూర్తి చేసింది.తల్లిదండ్రులు బొంగోని సత్యనారాయణ, జ్యోతి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామస్థులు, బంధువులు, ఉపాధ్యాయులు నిశితను అభినందించారు.

# శభాష్ ఎమార్వో

**- కుండపోత వర్షంలో సహాయ చర్యలు చేపట్టిన ఎమార్వో ఇక్బాల్, సిబ్బంది**
**- శభాష్ ఎమార్వో అంటూ పలువురు ప్రశంసలు**

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



ఖిలావరంగల్ మండల తహసీల్దార్ ఇక్బాల్ కుండపోత వర్షంలో బుధవారం లోతట్టు ప్రాంతాల్లో పర్యటించారు. వరద ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాల్లో సమస్యలను స్వయంగా పరిశీలించి, ప్రజలతో మాట్లాడి వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ప్రజలకు ఏదైనా అత్యవసర అవసరం ఉంటేనే బయటకు రావాలని సూచించారు. ప్రభుత్వం, అధికారులు ప్రజలకు అండగా ఉన్నారని భరోసా కల్పించారు. వాగులు, చెరువులు, లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తూ సిబ్బందికి తగిన సూచనలు అందించారు. ఈ పర్యటనలో ఆర్ఐ కీర్తన్, జూనియర్ అసిస్టెంట్లు వంశీ, శివ, జిపిఓ సుభాష్ పాల్గొని ప్రజలకు అవసరమైన సహాయం అందించేందుకు చర్యలు చేపట్టారు.

# నేటి పరీక్షలు వాయిదా

**వేద న్యూస్, కేయూ క్యాంపస్:**

మొంథా తుఫానుతో భారీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కారణంగా అక్టోబర్ 30న గురువారం జరగాల్సిన ఎల్.ఎల్.బి. త్రీవైడిసిలో నాలుగో సెమిస్టర్, ఎల్.ఎల్.బి. ఫైవైడిసిలో ఎనిమిదో సెమిస్టర్, బి.టెక్. ఫస్ట్ ఇయర్ ఫస్ట్ సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు కేయూ పరీక్షల విభాగం ప్రకటించింది. ఈపరీక్షలకు సంబంధించి కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య కే.రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన అన్ని పరీక్షలు యథావిధిగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించబడతాయని స్పష్టం చేశారు.

# దళితుల ఆత్మ గౌరవ ర్యాలీ కి తరలి రావాలి

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ మాదిగ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడికి ఇప్పటికి కేసు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న దళితుల ఆత్మ గౌరవ నిరసన కార్యక్రమానికి మండలములోని దళితులంతా తరలి రావాలని కోరారు. సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గుండ్రేడ్డి రాజు మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు కాసుపాక సురేష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి సావనపెల్లి శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బడుగు లింగం మాదిగ,తడ్కపెల్లి రాములు మాదిగ,సంపతి కొమురయ్య మాదిగ,ఎర్ర దేవరాజు మాదిగ,సావనపెల్లి ప్రభాకర్ మాదిగ,బోయిని మహేష్ మాదిగ, కొమ్ముల మహేష్ మహేష్ మాదిగ ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు సిద్ధమైన 1962 సిబ్బంది

**- నిలిచిపోనున్న పశు సంరక్ష సేవలు - కొన్ని నెలలుగా వేత్తనాలు అందక సిబ్బంది ఆవేదన - సిబ్బందిపై కరుణ చూపని ప్రజా ప్రభుత్వం..!**

**వేద న్యూస్, వేములవాడ:**



మూగజీవాల సేవలో ముందుంటారు కానీ వారు అందిస్తున్న సేవలపై ప్రభుత్వ మాత్రం శీతకన్ను చూపిస్తుందని 1962 సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 1962 పశుసంచార వాహన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో మూగజీవాల ప్రాణాలను నిలుపుతున్న సిబ్బందికి మాత్రం చాలీచాలని జీతాలతో అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్థాకలితో అలమటిస్తున్నమని అన్నారు. వేములవాడ డివిజన్ కేంద్రంలో ఉద్యోగులు మరియు సిబ్బంది బుధవారం పత్రిక ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వం సిబ్బంది జీతాల నిధులు విడుదల చేయకపోవడంతో కుటుంబ పోషణ రోజురోజుకు భారంగా మారుతుందని సిబ్బంది వాపోతున్నారు ప్రజా ప్రభుత్వం లోనైన తమ బతుకులు మారుతాయని ఆశలు పెట్టుకున్న సిబ్బందికి నిరాశ మిగిలిందని. ఇక చేసేది ఏమి లేక తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బంది సమ్మె సైరన్ మోగించామని, దీనితో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తున్న సుమారు 100 వాహనాల సేవలు నిలిచిపోనున్నాయని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి ఒక వాహనం చొప్పున 100 వాహనాలు సేవలందిస్తున్నాయని 1962 సంచార వాహన సేవలో పశు వైద్యులు, సహాయకులు, డ్రైవర్లు సేవలందిస్తుండగా సిబ్బందికి గత కొన్ని నెలలుగా వేతనాలు లేక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతున్నామని. క్షేత్రస్థాయిలో మూగజీవాలకు సేవలందిస్తున్నందుకు ప్రజల నుండి సిబ్బందికి అభినందనలు తప్ప ప్రభుత్వం నుండి వేతనాలు మాత్రం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 1962 మూగ జీవాల సేవలను పటిష్టంగా అమలుపరచి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి సిబ్బందిని ఆదుకోవాలని కోరుతున్నారు గతంలో మెరుపు సమ్మెకు పిలుపునివ్వడంతో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని, ప్రజా ప్రభుత్వం మీద నమ్మకంతో సిబ్బంది కుటుంబ పోషణ భారమవుతున్న సేవలు మాత్రం నిబద్ధత చేస్తున్నామని, ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులను విడుదల చేయాలని కోరారు.

# అక్రమ ఇసుక రవాణా ముఠా గుట్టు రట్టు

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ?ఎల్లారెడ్డిపేట మండలంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ముఠాను ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. బుధవారం ఉదయం 7:30 గంటలకు సత్యపిరిల దర్గా వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా, సిరిసిల్ల వైపు నుండి వస్తున్న ఇసుక లోడుతో ఉన్న లారీని (టి ఎస్ 07 యు జె6757) గుర్తించి ఆపారు. లారీ డ్రైవర్ అయిన తపాలా మల్లేశం (26)తండ్రి స్వామి, కులం వడ్డెర, ఎలగందుల గ్రామం, కొత్తపెల్లి మండలం, తన ఓనర్ అయిన అస్లాం తండ్రి ఖురేసి, ఎలగందుల గ్రామం ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మండలం నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అంగీకరించాడు. ?లారీ ఓనర్ అస్లాం ఖురేషి ముందు కారులో మారుతి కారు నెం:టి ఎస్ 09 ఈసీ 4437 వెళ్లి, రోడ్డులో పోలీసులు రాకపోకలను గమనిస్తూ అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్నట్లు డ్రైవర్ మల్లేశం తెలిపారు. ?ఈ అక్రమ రవాణాకు దూలం వెంకటేష్ (30) తండ్రి శ్రీనివాస్, కులం గౌడ్ కూడా సహకరిస్తున్నట్లు వెల్లడించారు. వెంటనే ఎస్సై రాహుల్ రెడ్డి బృందం అప్రమత్తమై, ఇసుక లారీతో పాటుగా..లారీ ఓనర్ అస్లాం ఖురేషి, సహకారి దూలం వెంకటేష్, మరియు వారు ఉపయోగించిన మారుతి కారు టి ఎస్ 09 ఈసీ 4437ను కూడా పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు.తరువాత ముగ్గురు నిందితులను, ఇసుక లారీని, మారుతి షిఫ్ట్ కారును పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై రాహుల్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, వారిని పట్టుకుని రిమాండ్‌కు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఐదుగురిపై కేసు నమోదు..!

**- శ్రీపాద ఎల్లంపల్లి కాలువ భూముల ఆక్రమణ కేసులో - పరిహారం పొందినప్పటికీ అక్రమ సాగు చేస్తున్నవారిపై చర్యలు**

**వేద న్యూస్, చందుర్తి:**




శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రధాన కాలువ కింద భూములు నష్టపోయి, ప్రభుత్వం నుండి పరిహారం పొందినప్పటికీ, ఆ భూమిని తిరిగి అక్రమంగా సాగు చేస్తున్న ఐదుగురిపై చందుర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు చందుర్తి ఎస్సై జె. రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాల ప్రకారం... మల్యాల గ్రామ శివారున సర్వే నంబర్లు 43, 53, 54, 84, మరియు 86 లలో ఎస్ఈపీ ప్రధాన కాలువ నిర్మాణం కోసం ప్రభుత్వం భూములను సేకరించింది. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నియమానుసారం పరిహారం కూడా చెల్లించింది. అయితే, పరిహారం పొందినప్పటికీ చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన మోత్కుపల్లి తిరుపతి, మోత్కుపల్లి గంగాధర్, దుర్గ కొమురయ్య, బుర్కా ఎల్లయ్య, మరియు పోతరాజు రాజేందర్ అనే ఐదుగురు వ్యక్తులు అక్రమంగా ఆ కాలువ భూములను తిరిగి ఆక్రమించి సాగు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

**- తహసీల్దార్ ఫిర్యాదుతో చర్యలు..**

ఈ వ్యక్తులు అక్రమంగా భూమిని సాగు చేయకుండా ఉండాలని అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ మరియు హద్దులు సూచించి, వాటి ప్రకారం మాత్రమే ఉండాలని సూచించినప్పటికీ, వారు ఆక్రమణను కొనసాగించి ప్రభుత్వానికి నష్టం కలిగించారని చందుర్తి మండల తహసీల్దార్ గుర్తించారు. ?దీంతో, మండల తహసీల్దార్ ఫిర్యాదు మేరకు ఎస్సై జె. రమేష్ పై ఐదుగురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. పరిహారం పొందిన ప్రభుత్వ భూములను తిరిగి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై హెచ్చరించారు.

# తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య కమిటీ ఎన్నిక

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ జాగృతి ఆధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య అధ్యక్షుడిగా మండ అనిల్ కుమార్ నిఉపాధ్యక్షుడిగా గరెపల్లి సాయి కుమార్, భూర శ్రీకాంత్ ని నియమిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ విద్యార్థులు సమాజ మార్పులో కీలక పాత్ర పోషించాలని, తెలంగాణ జాగృతి విద్యార్థి సమాఖ్య యువతలో సేవా భావం, సామాజిక చైతన్యం, తెలంగాణ గౌరవం పెంపొందించాలనే ధ్యేయంతో ముందుకు సాగాలని అన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మండ అనిల్ కుమార్, అలాగే గరెపల్లి సాయి కుమార్, భూర శ్రీకాంత్, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, యువత సాధికారత కోసం అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు.

# పాల డెయిరీ నిర్వాహకుల నిర్లక్ష్యం..!

**వేద న్యూస్, వేములవాడ:**




కరీంనగర్ డైరీ సంస్థలో పాడైపోయి బూజు పట్టిన దూద్ పేడ ను విక్రయిస్తున్న ఘటన కలకలం రేపుతోంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో వినియోగదారుడు సంటి రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల జిల్లా కేంద్రం నుంచి వేములవాడకు వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న ఈ డైరీ విక్రయశాఖలో తాను కొనుగోలు చేసిన దూద్ పేడ బూజు పట్టి పాడైపోయిందని వినియోగదారుడు సంటి రాజేందర్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై వివరణ కోరగా, అక్కడి సిబ్బంది సరైన సమాధానం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ప్రజారోగ్యాన్ని తాకట్టు పెట్టి, ఆహార భద్రతా చట్టాలను తుంగలో తొక్కుతున్న కరీంనగర్ డైరీ సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు వెంటనే స్పందించాలి అని వినియోగదారులు డిమాండ్ చేశారు. బూజు పట్టిన పాల పదార్థాలను ప్రజలకు అమ్మడం అంటే, ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడినట్టే అంటూ బాధిత వినియోగదారులు జింక శ్రీధర్, సోయాబ్ తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సర్దార్ ఐక్యత మార్చ్ సక్సెస్ చేయండి

## – బీజేపీ మండల అధ్యక్షుడు రమణారెడ్డి


**వేద న్యూస్, ఇల్లందకుంట:**



బిజెపి ఇల్లందకుంట మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఇల్లందకుంట లో సర్దార్ ఐక్యత మార్చ్ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఓబీసీ మోర్చా ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్ హాజరై మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధులు, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా ఈ నెల 31న కరీంనగర్ లో తెలంగాణ చౌక్ నుండి టవర్ సర్కిల్ వరకు నిర్వహించే కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలోని 560 సంస్థానాలను ఒక్క జెండా కిందకు తెచ్చి, భారతదేశాన్ని ఏకం చేసిన మహనీయుడిని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కొత్త శ్రీనివాస్, ఇంగ్లే ప్రభాకర్,అబ్బిడి తిరుపతి రెడ్డి, తడిగోప్పుల రమేష్, నల్ల దేవేందర్ రెడ్డి, ఉప్పు దుర్గయ్య, చదువు సాయిరెడ్డి, కోడం భరత్, కంకణాల భాస్కర్ రెడ్డి, అశోక్,సురేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ మా బాధ్యత

**వేద న్యూస్,శాయంపేట:**


– ఎస్సై జక్కుల పరమేష్

శాయంపేట మండల గ్రామ ప్రజలు మొంథా తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ సూచించారు. ఎస్సై జక్కుల పరమేష్ మాట్లాడుతూ కరెక్ట్ స్తంభాలను, విద్యుత్ వైర్లను, ట్రాన్స్ఫార్మర్లను తాకకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ఉదృతంగా ప్రవహిస్తున్న చెరువులు ,వాగుల దగ్గరకు వెళ్ళవద్దని హెచ్చరించారు. వ్యవసాయ ఇతర పరిసర ప్రాంతాల్లో విష సర్పాలతో జాగ్రత్తగా ఉండాలని,శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకుండా బయటికి రాకుండా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు . అత్యవసర పరిస్థితుల్లో తప్ప తప్పనిసరి పరిస్థితులు మాత్రమే బయటకు వెళ్లాలని, తల్లిదండ్రులు పిల్లలను రోడ్లపైకి రానీయకుండా జాగ్రత్తగా తీసుకోవాలని,రోడ్డు పై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించాలని విజ్ఞప్తి చేశారు.నెమ్మదిగా వెళ్ళండి మీరూ క్షేమంగా ఉండాలి మీ రక్షణ మా బాధ్యత అని శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

దెబ్బతింటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, కావాల్సిన మరమ్మతులు చేయాలని సూచించారు.

రైతులు కొనుగోలు కేంద్రాల్లో పోసిన దాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల బాధ్యులు ఆయా శాఖల అధికారులు తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలవకుండా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంకా వరి కోతలు మొదలు పెట్టిన రైతులు మరో మూడు రోజులు వాయిదా వేసుకోవాలని కోరారు. ప్రాణ, ఆస్తి, పశువుల నష్టం వాటిల్లకుండా చూడాలని, ఏమైనా నష్టం జరిగితే జిల్లా అధికారులు దృష్టికీ తీసుకురావాలని సూచించారు వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు పొంచి ఉంటాయని ఎంపీడీవోలు, ఎంపీలు పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పారిశుద్ధ్య సమస్య రాకుండా ఏర్పాట్లు చేయాలని, నీరు నిలవకుండా నిల్వ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించి అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా మత్స్యకారులు ఎవరూ చేపలు పట్టడానికి వెళ్ళవద్దని సూచించారు. కల్వర్టులు దాటువద్దని, నీటి వనరుల సమీపంలో ప్రయాణాలు చేయవద్దని, అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటకు రావద్దని ఇంచార్జి కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

**కంట్రోల్ రూం అందుబాటులో..**

కంట్రోల్ రూం అందుబాటులో ఉంటుంది. వర్షం, వరద ప్రభావిత ప్రజలు టోల్ ఫ్రీ నంబర్ 93986 84240 ఉందని. వర్షం, వరద ప్రభావిత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు

## – ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి
## – నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటీ భాస్కర్

**వేద న్యూస్, టేక్మాల్ :**

రాష్ట్రంలో పేద విద్యార్థులు భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దని, ఫీజు రిజయంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షులు నాయికోటీ భాస్కర్ అన్నారు. బుధవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో పత్రిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్ మెంట్ పై ఆధారపడి విద్యార్థులు చదువుకుంటున్నారని అన్నారు. అదే ఫీజు రియంబర్స్ మెంట్ తో కళాశాల యజమాన్యాలు కాలేజీలను నడిపిస్తున్నారని అన్నారు. బకాయిలు పెండింగ్‌లో ఉంచడంతో విద్యార్థులు చదువులు కొనసాగించలేకపోతున్నారని అన్నారు. కాలేజీలలో ల్యాబ్ లు, హాస్టళ్లు, లైబ్రరీలు సక్రమంగా నిర్వహించలేక విద్యా ప్రమాణాలు పాటించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూ.900 కోట్లు ఫీజు రియంబర్స్ మెంట్ పెండింగ్లో ఉంచడంతో 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదకరంగా మారిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడం విచారకరం అని అన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోతే విద్యార్థులకు అండగా యువజన సంఘాలు ఉంటాయన్నారు.



## సులబ్ కాంప్లెక్ నిర్మాణంపై
# రాజకీయం చేయడం సరికాదు

## – గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్


**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బస్ స్టాప్ ఆవరణలో సులాబ్ కాంప్లెక్ లేక ప్రయాణికులు అలాగే ఇతర పనులపై మండల కేంద్రానికి వచ్చే వారిలో ముఖ్యంగా మహిళలు చాలా ఇబ్బందులు గురవుతున్నారు.అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని రైతు బజార్ షెడ్డు ను తొలగించి అదే స్థలంలో నూతనంగా సులాబ్ కాంప్లెక్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారులకు ప్రజా ప్రతినిధులకు మానకొండూరు నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. కానీ మండలకేంద్రానికి చెందిన కొంతమంది ఇది ఇక్కడ వద్దు అని ఒకరు ..ఇక్కడే కావాలని ఇంకొకరు ఇలా దీనిపై కూడా రాజకీయం చేయడం సరికాదని ప్రజల అవసరాల దృశ్య అన్ని ఆలోచించిన తరువాత ఎవరికి ఇబ్బందులు కలగకుండా రైతు బజార్ షెడ్డు ను తొలగించి ఈ స్థలంలో సులాబ్ కాంప్లెక్ నిర్మాణం పూర్తి చేయాలని అధికారుల ఆదేశాలు ఇవ్వగా వారి ఆదేశాలు మేరకు పనులు చేపట్టడం జరుగుతుంది అని ఇల్లంతకుంట గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ తెలిపారు.దీనికి అందరి సహకారం ఇవ్వాలని వారు కోరారు.

# అకాల వర్షాలతో అప్రమత్తం ఉండాలి

**వేద న్యూస్, చొప్పదండి :**



తుఫాన్ ప్రభావం తో కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి తో ఫోన్లో మాట్లాడి, అన్ని శాఖలు అధికారులు ప్రజలకి అందుబాటులో ఉండాలని సూచించారు. ఐకెపి కేంద్రాలు ప్రారంభం అయినా నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలని, టార్ఫలిన్ రైతులకి అందుబాటులో ఉంచాలి. రైతులకి, సిబ్బంది కి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని అదేశించారు. తుఫాన్ ప్రబావం వర్షాలు ఎక్కువగా కురుస్తున్న నేపథ్యంలో నియోజకవర్గం ప్రజల భద్రత పై తగు జాగ్రత్తలు తీసుకోవాలి. రెవెన్యూ, విద్యుత్ సిబ్బంది తో మాట్లాడి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఎంఆర్ పి కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు

**వేద న్యూస్, రుద్రూర్ :**

ఎంఆర్ పి ధర కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని తూనికల శాఖ అధికారి ఎస్సై సందీప్ హెచ్చరించారు.రుద్రూర్ మండల కేంద్రంలోని పలు దుకాణ సముదాయాలను బుధవారం తూనికల శాఖ అధికారి ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఏదైనా వస్తువు ఎంఆర్ పి ధరల కంటే ఎక్కువ ధరకు విక్రయిస్తే దుకాణ యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయాని దుకాణ యజమానులకు ఆయన సూచించారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ నరేష్ తదితరులు ఉన్నారు.



వేద న్యూస్



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## – ఎస్సై వీ. గోవర్ధన్



**వేద న్యూస్,నల్లబెల్లి :**

మొంథా తుఫాను ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నల్లబెల్లి ఎస్సై వడిచర్ల.గోవర్ధన్ బుధవారం ప్రకటన ద్వారా తెలిపారు మండల ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకరాదని పాత భవనాలు, గోడలు ప్రమాదకరంగా ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల న్నారు. వాగులు, లోతట్టు ప్రదేశాలలోకి వెళ్లకూడదని సూచించారు. అత్యవసరమైతేనే బయటకు వెళ్లాలని, లేనిపక్షంలో ఇళ్లలోనే ఉండాలని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు పిల్లలను రోడ్లపైకి రానీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాలలకు ఇప్పటికే సెలవులు ప్రకటించబడినందున ఇంట్లోనే ఉంచాలని సూచించారు.

# ప్రతీ నిమిషం విలువైనది

- ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ డే-2025 థీమ్
- బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలివి.. గుర్తిస్తే చికిత్స సాధ్యం
- న్యూరాలజీ డీఎం డాక్టర్ కందికొండ రాజేందర్



**వేద న్యూస్, జమ్మికుంట:**

అక్టోబర్ 29 ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ డే కాగా, ఈ డే ను పురస్కరించుకుని స్ట్రోక్ లక్షణాలు, చికిత్స గురించి ప్రముఖ వైద్యుడు, కన్సల్టెంట్ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ కందికొండ రాజేందర్ వివరించారు. బుధవారం ఆయన జమ్మికుంట పట్టణంలో అమృత న్యూరో హాస్పిటల్లో స్ట్రోక్ లక్షణాలు, చికిత్స పై పలు విషయాలు వెల్లడించారు. మెదడుకు రక్తప్రవాహం ఆగిపోవడంతో కణాలు దెబ్బతినే పరిస్థితిని 'బ్రెయిన్ స్ట్రోక్' అంటారని, రక్తనాళం మూసుకుపోవడం లేదా పగిలిపోవడం వల్ల సంభవించవచ్చని చెప్పారు. స్ట్రోక్ వచ్చిన నాలుగున్నర గంటల్లో చికిత్స ప్రారంభిస్తే ప్రమాదాన్ని నివారించొచ్చని స్పష్టం చేశారు.

మూతి వంకరపోవడం కానీ మాటలు తడబడుతూ రావడం, లేదా మనం మాట్లాడేది ఎదుటివారికి అర్థం కాకపోవడం లేదా ఒక కాలు/ఒక చేయి బలహీనంగా మారడం, మతిమరుపు, సరిగా నడవలేకపోవడం, ఒక ప్రక్కకు తోలినట్లుగా ఉండడం, కంటి చూపులో మార్పు రావడం వంటి లక్షణాలు పేషెంట్లో కనిపిస్తాయని.. అవి గమనిస్తే వెంటనే న్యూరాలజిస్టును సంప్రదించాలని సూచించారు. దీనికిగాను త్రంబోలైసిస్ ఇంజక్షన్ ను నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చేసుకోవాలన్నారు. మనిషికి వచ్చే పక్షవాతంలో రెండు రకాలు ఉంటాయని, మొదటిది ఇష్క్మిస్ట్రోక్( రక్తం గడ్డ కట్టడం) మెదడులోని రక్తనాళాల్లో రక్త ప్రసరణ సక్రమంగా లేక శరీరంలోని కొన్ని భాగాలు చచ్చుబడి పోతాయని, రెండోది హెమరేజిక్ స్ట్రోక్ (రక్తస్రావం) మెదడులో రక్తనాళాలు అంతర్లీనంగా రక్తస్రావం జరుగుతుండడం అని వివరించారు. పక్షవాతం వచ్చేందుకు పలు కారణాలూ ఉంటాయని, అందులో ముఖ్యంగా వయసు పెరగడం, వారసత్వం, ధూమపానం, మద్యపానం, అధిక పని ఒత్తిడితో పక్షవాతం వచ్చేందుకు గల ముఖ్య కారణాల అని చెప్పారు. డయాబెటిస్,రక్తపోటు(బిపి), స్థూలకాయం సమస్యలు ఉంటే పక్షవాతం పొంది ఉన్నట్లేనని మీ దగ్గర్లో ఉన్న న్యూరాలజిస్టును సంప్రదించాలని వైద్యులు డాక్టర్ రాజేందర్ కందికొండ ఎండీ డీఎం న్యూరాలజీ వెల్లడించారు.

## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తాసిల్దారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. జలమయమయ్య ప్రాంతాలలో నిర్వాసితులైన ప్రజలకు భోజనం, వృద్ధులకు పండ్లు, పిల్లలకు ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలన్నారు. చెరువులు నిండి వంకలన్నీ ఉధృతంగా ప్రవహించనున్న నేపథ్యంలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని లు గ్రామాలు జల మాయమయ్యే ప్రాంతాల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉధృతితో రోడ్లు తెగిపోయిన ఉదృతంగా ప్రవహించిన ఆయా ప్రాంతాల్లో ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని బ్యారికలు ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల బారిన పడకుండా చూడాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు కుంటలు లోని నీటిమట్టలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేస్తూ క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## – బిజెపి మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ



**వేద న్యూస్, రుద్రూర్ :**

తుఫాను ప్రభావంతో తెలంగాణలో కురుస్తున్న అకాల వర్షాలకు రుద్రూర్ మండలంలో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యం తడిసి ముద్దయింది. బుధవారం రుద్రూర్ మండల బిజెపి నాయకులు రైతుల కల్లాల వద్దకు వెళ్లి వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రుద్రూర్ మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ లేదని, వెంటనే మార్కెట్ కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. మైచర్ మిషన్ లో తేడా వస్తుందన్నారు. రైస్ మిల్లులు అన్నిటికీ అలాట్మెంట్ ఇచ్చి తడిసిన ధాన్యంతో అన్నిటిని తొందరగా కొనుగోలు చేయాలని రుద్రూర్ మండల కమిటీ తరపున ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గూడూరి ప్రశాంత్ గౌడ్, నియోజవర్గ సీనియర్ నాయకులు పార్వతీ మురళి, మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి గజేందర్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు, ఎర్రోళ్ల గంగాధర్, యువ మోర్చా మండల అధ్యక్షుడు కుమ్మరి గణేష్, శివప్రసాద్, వరప్రసాద్, వినోద్ కుమార్, మాధవ్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిఎంహెచ్వో



**వేద న్యూస్, నల్లబెల్లి :**

నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తొలుత రికార్డులను, మందులను పరిశీలించారు ఈ సందర్భంగా డీ ఎం హెచ్ వో సాంబశివ మాట్లాడుతూ నల్లబెల్లి వైద్యాధికారి డాక్టర్ ఆచార్య, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రస్తుత మొంథ తుఫాన్, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల ద్వారా విష జ్వరాలు తదితర రోగాల బారిన ప్రజలు పడే అవకాశం ఉందని, ఆస్పత్రి సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండి ప్రజలకు సరైన వైద్యం చేయాలని , అదేవిధంగా మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సంబంధమైన సర్వేలను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆచార్య, నిఖిల, హెచ్ ఏ కృష్ణ, ఫార్మసిస్ట్ రంగారావు,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీలో చేరిన పోగుల అశోక్

- ఎంపీగా పోటీ చేసిన పోగుల
- కాషాయ తీర్థం పుచ్చుకున్న మరికొందరు
- పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన గంట రవికుమార్



**వేద న్యూస్, హనుమకొండ:**

గత లోక్ సభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా వరంగల్ ఎంపీ స్థానానికి పోటీ చేసిన పోగుల అశోక్ బుధవారం శివనగర్ లోని పార్టీ కార్యక్రమంలో బీజేపీలో చేరారు. ఆయనకు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఆయనతో పాటు మరో ఇద్దరు వ్యాపారులు ఐత వినోద్ కుమార్, చింతం పురుషోత్తం కూడా బీజేపీలో చేరారు. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలేపాక మార్టిన్ లూథర్ ఆధ్వర్యంలో కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రం లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. దేశంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని గంట పేర్కొన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా స్థానిక ఎన్నికల్లో బీజేపీ అధిక సీట్లను గెలుచుకోవడం ఖాయమని గంట స్పష్టం చేశారు. పార్టీలో చేరిన పోగుల అశోక్ మాట్లాడుతూ బీజేపీ చొరవతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని, మిగతా పార్టీలు ఓట్ల కోసం హామీలు ఇచ్చి ఎస్సీలను మోసం చేశాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిలో బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. వాటి వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు వివరిస్తామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీతోనే దేశం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. జిల్లాలో పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యలపై జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ చేస్తున్న పోరాటానికి ఆకర్షితుడినైనట్టు స్పష్టం చేశారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటు పడతానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసి రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఏనమాముల మండల అధ్యక్షులు బుద్దే శ్రీనివాస్, జిల్లా నాయకులు వడ్డమానుకోట తిరుపతి, బొడ్డు రాకేష్, తమ్మిశెట్టి క్రాంతి కుమార్, కొత్తకొండ రాజు, శ్రవణ్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# 'సైబర్ మేధ-ఏఐ'పై శిక్షణ

కార్యక్రమాన్ని రూపొందించారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు లయన్ గంప నాగేశ్వర్ రావు, ప్రముఖ సైబర్ నేరాల అవగాహన నిపుణులు ప్రవీణ్ అర్జున్, పోలీస్ ట్రైనర్ ఉపాధ్యాయులు నిఖిల్ లు వివిధ రకాల సైబర్ నేరాలు జరిగే పద్ధతులు, వాటి నివారణ, నిర్వీర్యం చేసే విధానాలపై శిక్షణ ఇచ్చారు. ప్రైవేట్ బ్యాంకుల అధికారులు సైతం బ్యాంకు ఖాతాల నుండి డబ్బులు ఎలా వెళ్తాయో మెలకువలపై అవగాహన కల్పించారు.

సైబర్ నేరాల అవగాహనను ప్రజల్లోకి పూర్తిస్థాయిలో తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మధుకర్ స్వామి పిలుపునిచ్చారు. ఈ పిలుపునకు స్పందిస్తూ, ఇంపాక్ట్ ట్రైనర్లు తమ చుట్టూ ఉన్న సమాజంలో సైబర్ నేరాల అవగాహన కల్పించే బాధ్యతను ముందుండి నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిక్షణలో పాల్గొన్న ఇంపాక్ట్ ట్రైనర్లకు, ఇతర ట్రైనీలకు ఉన్నత పోలీసు అధికారుల చేతుల మీదుగా సర్టిఫికెట్లతో పాటు తిరుమల తిరుపతి లడ్డు ప్రసాదం, 2026 తిరుమల తిరుపతి దేవస్థాన డైరీని బహుమానంగా అందజేశారు. సహభాగస్వామ్యంలో భాగంగా ఈ కార్యక్రమంలో పోలీస్ ట్రైనింగ్ సెంటర్ మేడ్చల్, ఇంపాక్ట్ ట్రైనింగ్ సంస్థ, లయన్స్ క్లబ్ స్వచ్ఛంద సంస్థ, టి-షీల్డ్ మరియు స్కిల్ వేద అనే సంస్థలు పాలుపంచుకున్నాయి.

# మానవత్వం చాటుకున్న ఓన్ ప్లేట్ డ్రైవర్లు



**వేద న్యూస్, హనుమకొండ:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్దే ఉంటున్న హనుమకొండ లోని బాలసముద్రం కు చెందిన డ్రైవర్ రాళ్లబండి యకాంబరంచారి కి ఓన్ ప్లేట్ డ్రైవర్ మిత్ర బృందం తరపున 19వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. పల్లెర్ల యాకుబ్ అధ్యక్షతన తన డ్రైవర్ల మిత్రబృందంతో కలిసి సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి అశోక్, ఎం మహేష్, వి నవీన్, కృష్ణ,ఎస్ చిరంజీవి,ఎం రమేష్, ఏ రాజేందర్, సిహెచ్ రంజిత్, బి విజయ్, డీజే నరేష్, ఏ గణేష్, కె ప్రవీణ్, సురేష్, జి పరశురాములు, ఎస్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు అతీతంగా అభివృద్ధి

కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు.ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు 15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు.పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రానున్న నాలుగు సంవత్సరాల కాలానికి సరిపడా మందుల ఇండెంట్ తనకు సమర్పించాలని, నిధులు సమకూరుస్తానని వెల్లడించారు. ఆయుష్మాన్ భారత్ రిజిస్ట్రేషన్లు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు రోజువారి నివేదికల సమర్పించేందుకు ఉచితంగా ట్యాబ్ అందజేస్తామని తెలిపారు. సోలార్ పవర్ వినియోగం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ పథకాలను గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. తన క్షేత్రస్థాయి పర్యటనలో అనేక పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేవని వెల్లడించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బంది వేతనాలు పెంచాలని, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించాలని సూచించారు. మధ్యలో చదువు ఆపేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి వారిని తిరిగి పాఠశాలలో చేర్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. విద్య, వైద్యం తదితర రంగాల్లో కేంద్రం అనేక నిధులు వెచ్చించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. ప్రజలు ఈ పథకాలను సద్వినియోగం చేసుకునేలా వారికి గ్రామస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారుల్లో ఉందని అన్నారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇన్చార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్య సంస్థలకు సెలవు

**వేద న్యూస్, వరంగల్ :**

మోంథా తుఫాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని యాజమాన్యాల పాఠశాలలకు నేడు గురువారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలలకు సెలవు ప్రకటించినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ అత్యవసర సమాచారాన్ని తమ పరిధిలోని విద్యా సంస్థల విద్యార్థులకు, పేరెంట్స్ కు తెలియజేసి తగిన చర్యలు తీసుకోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073